# నిజాయితి

*

* రచన; శ్రీ పరిణాం రామచంద్రమూర్తి *




సూర్య కిరణములు మొహముమీద పడగానే చటుక్కున తెలివి వచ్చింది రామ్మూర్తికి. వెంటనే అలారమ్ టైమ్‌పీస్ వైపు దృష్టిసారించాడు. సరిగ్గా గ. 7-10 ని. లు అయింది. అబ్బా! అప్పుడే చాలా టైమయి పోయిందే! ఏమిటి ఇంతవరకు మెలకువ రాలేదు. ఇంత మొద్దు నిద్ర ఏమిటి? అనుకున్నాడు స్వగతంగా. వెంటనే గతరాత్రి సెకండ్‌షో మహిమ అనుకున్నాడు. వెధవ సినిమా చెంగల్రావుపేట చేంతాడులాగా ఒకంతట అయింది కాదు. అది గాకుండా మధ్యలో కరెంటు ఫెయిలవడం మొకటి. మొత్తంమీద బంగారంలాంటి నిద్ర పాడు చేసింది రామ్మూర్తికి. ఆ వెధవ 'సుబ్బారావుగాడు బలవంతపెట్టకపోతే హాయిగా రూములో నిద్రపోయేవాడ్ని' అనుకున్నాడు. సుబ్బారావు రామ్మూర్తికి కో ఎంప్లాయీ.

వెంటనే క్రిందటి రోజు టెలిగ్రామ్ సంగతి గుర్తు వచ్చి బ్రష్‌పై పేస్టుపట్టించి కాలకృత్యములు మొదలుపెట్టాడు. స్నానపానాదులు ముగించి బైటపడ్డాడు సరిగ్గా 8-05 ని॥ లు అయింది. అంటే సరిగ్గా 10 ని॥ లు ఉంది ట్రెయిన్ రావడానికి. వెంటనే ఎదురుగా కనపడిన రిక్షాని పిలిచి స్టేషనుకు పోనిమ్మన్నాడు. పాపం రామ్మూర్తి హడావిడిగా స్టేషనుకు వెళ్ళేసరికి-ట్రెయిను, అరగంట లేటు-అని తెలిసింది.

ఎంత తొందరగా ప్రియమిత్రుని చూద్దామా అని ఆత్రుతతో వచ్చిన రామ్మూర్తికి చాలా ఆశాభంగమయింది. హుషారుగా వచ్చిన రామ్మూర్తికి నీరసం ముంచుకొచ్చింది ఒక్కసారి ట్రెయిన్ 'లేటు' అని తెలియగానే. ఇంక చేసేది లేక అక్కడున్న సిమెంటు బెంచీపై చతికిలపడ్డాడు.

రామ్మూర్తి మనస్సు ఆనందంతో ఉరకలు వేస్తోంది.



★ అతి తక్కువ ధరలో...
అతి ఉత్కృష్టమైనది.

# మెర్క్యురి పెన్సిల్లు

దేశమంతటనూ
ప్రఖ్యాతిచెందిన
స్టేషనర్సువద్ద
* బ్లాక్ లెడ్ మరియు * కలర్సులలో, లభించును.

: తయారించువారు :

## ది. మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరీ,

నెం. 3, స్ప్రింగర్సు వీధి : : మదరాసు-1,

తన ప్రియమిత్రుని సమాగమం ఎంత తొందరగా పొందుదామా అనియున్న ఆత్రుతతోయున్న రామ్మూర్తికి నిముషమొక యుగంగా తోస్తున్నది. వెధవ టయిము కదలకుండా ఉండే ఈ రోజు అని మనస్సులో తిట్టుకున్నాడు. రామ్మూర్తి ఆలోచనలు మిత్రుని వైపు మళ్ళాయి. వేణుగాడు ఎలా ఉన్నాడో ఇప్పుడు. వెధవ చిన్నప్పుడు పీలగా ఉండేవాడు. కాని చెడ్డ అల్లరిచేసేవాడు. వాడు 'బాక్సింగ్'లో మంచి ఎక్స్‌పర్టు. వాడికన్న పెద్ద వాళ్ళనయినా ధైర్యంగా ఎదిరించేవాడు. రవణగాడు మాకన్న మూడేండ్లు పెద్దవాడు' 'ఒరే, నే నెవడితోనైనా కుస్తీపడతాను గాని వేణుడితో మాత్రం పట్టను' అనేవాడు. ఇప్పుడేమయినా కాస్త ఒళ్ళుచేసుకుండేమో? లేక అలాగే ఉన్నాడో. చిన్నతనంలో ఒక్కరోజు స్కూలు ఎగ్గొట్టి వాళ్ళవిసరి చెట్టు ఎక్కి ఉసిరికాయలు కోసేవాళ్ళం. వాళ్ళ గోడమీద కూర్చొని ఉప్పులో అద్దుకొని తినేవాళ్ళం. ఎక్కడ తిరిగినా ఇద్దరూ కలసే. ఇద్దరూ ఒకటవ క్లాసునుండి, ఎస్. ఎస్. ఎల్. సి. దాక కలిసి చదివాము. కాని వేణుపరీక్ష పోవటంవల్ల [illegible] విడిపోయాము. రామ్మూర్తి బి. కాం. ప్యాసయి బ్యాంకులో పనిచేస్తున్నాడు. వేణు ఢిల్లీలో ఎదో కంపెనీలో పనిచేస్తున్నాడు. ఆ చిన్నతనం రోజులు మనసులో మెదిలేసరికి రామ్మూర్తికి పెదవులపై దరహాసం మెదిలింది. ఆ 'రోజులు ఎంత బాగున్నాయి' అనుకున్నాడు స్వగతంగా.

తన చుట్టూ ఫ్లాట్ ఫారమ్‌మీద ఒక్కసారి కలకలం బయలుదేరేసరికి రామ్మూర్తి ఊహాలోకంనుండి ఈ లోకంలోకివచ్చి పడ్డాడు. ఎవరూ చూసినా హడావిడిగా పరుగెత్తేవాళ్లే, కూలీలు పెట్టెలు నెత్తిమీద ఎత్తుకొని పరిగెడుతున్నారు. ఒక కూలీ రెండు పెట్టెలు నెత్తిమీద పెట్టుకొని ఒక పెట్టెలో ఎక్కబోతుంటే 'ఇందులో కాదు ఆ ప్రక్క పెట్టెలో పెట్టు' అని అదిలిస్తున్నాడో పెద్దమనిషి. ఎవరో స్టూడెంట్సు ఎస్కరషన్ వెళుతున్నారు. అంతా వారిదే హడావుడి. జోక్సు కట్ చేయటం (ప్రక్కనున్న అమ్మాయిలమీద) ఒకర్నొకరు చరచుకోవటం వాళ్ళని పట్ట శక్యంకానట్లు నవ్వుల్లో మునిగియున్నారు. టీ, కాఫీ, అంటూ పరుగెడుతున్నారు పెట్టెలదగ్గర కాంటీను సర్వర్లు, పాన్, సిగరెట్లు, బీడీ ఒక ప్రక్కనుంచి అరుస్తున్నారు. అమ్మ 'అర

పళ్లు కావాలి, చక్కర కేళీ అమ్మా, చాలా బాగుంటాయి తీసుకోండి డజను ఇమ్మంటారా' అంటున్నాడు వ్యాపార చతురోక్తితో కూడిన చనువుతో. ఒక ప్రక్కనుంచి ధర్మం బాబూ, అంటున్నారు బిక్షగాళ్లు మొత్తంమీద పెద్ద కలకలం బయలుదేరింది ప్లాటుఫారం మీద.

రామ్మూర్తి కళ్లు చకచకా వెదుకుతున్నాయి, ప్రతీ పెట్టెకి దూసుకుపోయి. అడుగులు వడిగాపడుతున్నాయి. ఒక్కసారి ఆగాడు రామ్మూర్తి 'ఏరా, రామ్మూర్తి. చాలా కంగారుగా తిరుగుతున్నావేమిట్రా' అని కేకవిని. వెనక్కుతిరిగి చూచాడు. ఎదురు కనుపించాడు వేణు. బాక్ ఫ్రాంట్ మీద వైట్ షర్టు టక్ చేసి. చటుక్కున కౌగలించుకున్నాడు రామ్మూర్తి పట్టరాని ఆనందంతో. 'ఒరే, ఒరే, వదలరా, ఇదేమన్నా ప్లాట్ ఫారమా, లేక మనిల్లు అనుకున్నావా! అంటూ విడిపించుకున్నాడు. పదరా మనరూమ్‌కి అంటూ దారి తీసాడు రామ్మూర్తి.

రామ్మూర్తి రూమ్ తలుపు తీసి, ఇదిరా మదీయ అంతఃపురము, ఇదియే మదీయ హంసతూలికాతల్పం ఎం? అంటూ ప్రక్కనున్న మడత మంచము చూపెట్టాడు. ఒరే, ఒరే ఇక చాలించు, ముందు నేను స్నానం చేయాలి దానికి ఏర్పాటుచూడు, అన్నాడు వేణు. ఒరేయి నాయనా ఇది విశాఖపట్నం, ఇక్కడ పంపులు వాటి ఇష్టమున్నప్పుడు పడతాయి లేకపోతేలేదు. అందుచేత తమరు ముఖం కడుక్కొని తృప్తిపడితే మధ్యాహ్నం వైపువచ్చాక దాని సంగతి చూడొచ్చు అన్నాడు వేణు. అరగంటలో ముగించి రడీ అయి ఏరా ఇప్పుడు ప్రోగ్రామ్ ఏమిటి? అన్నాడు. ఒరేయ్ ముందు హోటల్‌కి పద భోజనం కానిచ్చి ప్రోగ్రామ్ సంగతి తరువాత ఆలోచిద్దాం అన్నాడు మూర్తి. భోజనం ముగించి బయట పడ్డాక, ఒరే కాస్సేపు రూమ్‌లో నడుమువాలుద్దాము అన్నాడు వేణు. పోనీలే పాపం రాత్రి అంతా ట్రెయిన్‌లో నిద్ర ఉండదు. అనుకొని రామ్మూర్తి 'సరే'పద అన్నాడు.

బాబూ, ఇదిగో బక్కెట్లనిండా నీళ్లు పెట్టాను, నేను ఎల్తున్నాను బాబూ-అని పని మనిషి మాటతో మగతగా ఉన్న రామ్మూర్తిలేచి 'సరే వెళ్లు' అన్నాడు. టైము పావు తక్కువ అయిదు. ఎండ ఇంకా తగినట్లు లేదు అనుకున్నాడు. ఇద్దరూ స్నానాలు ముగించి బీచ్‌కు బయలుదేరారు.

బస్‌స్టాండ్ జంక్షన్ వద్ద దృశ్యం రామ్మూర్తికి 'షాక్'లా తగిలింది ఒక ముసలాడిని ఇద్దరు పోలీసు లాక్కెలుతున్నారు. జనంగుంపుగా మూగియున్నారు. అందులో ఒకడన్నాడు 'ఎవరి జేబో కొట్టేశారు బాబూ అందుకే పోలీసులు లాక్కెలుతున్నారు.' నన్ను చూచి అన్నాడు మూర్తీవేణు, 'ఒరే ముత్త ఇలాంటి వాళ్ళను చూచి జాలి కూడదురా! వెధవలు ఏమీ తెలియనట్లుంటూనే బస్సులో ఎక్కేవాళ్ళ పర్సులు కొట్టేస్తారు.'

ఒరే వేణు వాడలాంటి వాడుకాదురా, నీ కొక కథ చెప్తాను వింటావా అన్నాడు రామ్మూర్తి, సరే బీచ్‌లో కూర్చొని తీరిగ్గా చెప్తుగాని అన్నాడు వేణు.

ఇద్దరూ బీచ్‌లో చతికిల పడ్డారు. ఇప్పుడు చెప్పరా ఆ కథఏదో అన్నాడు వేణు తీరిగా బఠాణీలు నముల్తూ.

ఒరేయ్, నీకు గుర్తుంది కదూ! నేను పి. యు. సి. పాస్ అయాక మా నాన్నగారు రిటైర్ కావడం, మా అన్నయ్య తెచ్చే కొద్ది జీతంతోనూ సంసారం గడిచే

గత 58 సంవత్సరములనుంచీ ప్రసిద్ధి చెందినది.

స్థాపితము 1914




ఫోన్ : ఆఫీసు 246. రెసిడెన్స్ : 124.

Tel : "SAMADBIDI"

మంచి ఆకుతోనూ, శ్రేష్టమైన

పొగాకుతోనూ తయారించిన

సమద్, జాడి & సాదా

బీడీలనే వాడి ఆనందించండి.


——— : తయారించువారు : ———

సమద్ బీడి ఫేక్టరి

వేలూరు-4 [N. A.]


శ్రీ ఏం.... ఎలక్ట్రిక్ మోటార్లను జాగ్రత్తగా కాపాడుకొనుటకు
మా స్విచ్చులు, స్టార్టర్లనే ఉపయోగించండి.

*



శ్రీ ఏరు....

మోటార్లు కొనేముందు
వాటి మీద "డీలక్సు" గుర్తున్నదా
అని చూచి కొనండి.



ఆంధ్రప్రదేశమునుంచి, ఏజంట్లు, మరియు
డిస్ట్రిబ్యూటర్ల ధరఖాస్తు కోరబడుచున్నాము.

: వివ[illegible]లకు :

Phone: 30165

DELUX FOUNDRY

PATEL ROAD : : COIMBATORE-9.

వాళ్లం. మా నాన్నగారు 'ఇక వీడ్ని చదువు మానిపిస్తే సరి. వీడూ ఏదో ఉద్యోగం చేస్తే పెద్దబాబు జీతంకు ఏదో వేన్నీళ్ళకు చన్నీళ్ళు తోడైనట్లు గడుపుకురావచ్చు అన్నారు' కానీ నాకు మాత్రం ఎలాగైనా చదివి కనీసం డిగ్రీ తీసుకోవాలని బలమైన సంకల్పం. ఆఖరికి మీ నాన్నగారు చెప్తే కదా మా నాన్నగారు శాంతించి నన్ను బి.కాంలో చేరిపించింది.

ఆ రోజు సాయంత్రం వేణుతండ్రి రాఘవరావుగారు మూర్తి ఇంటికి వచ్చారు. మూర్తి తండ్రిగారికి ఆయనకు చాలా స్నేహం. ఇద్దరూ ఈ మాటా మాట్లాడుకున్నాకా రామ్మూర్తి చదువివిషయం ప్రస్తావించి రామూర్తి తండ్రిగారు ఆయనన్నారు 'రామ్మూర్తికేమండీ మీరేమన్నా ఫీజుకట్టులా ఏమన్నా నా వాడికి బాగా మార్కులు వచ్చాయికదా! స్కాలర్ షిప్పుమీద చదువుకుంటాడు. అయినా అతనికి శ్రద్ధ ఉన్నప్పుడు మానిపించటమెందుకు చదివించండి.' మావాడున్నాడు చూశారూ ఎస్. ఎస్. ఎల్. సి. ఒకసారి తప్పి రెండోసారి ప్యాసయ్యాడు. పోనీ అని పి. యు. సి లో చేర్పిస్తే అందులోనూ ఒక పార్టు శేషం మిగిల్చాడు.

ఆయనమాటలు విన్నాక రామ్మూర్తి తండ్రిగారు వాడు సరదాపడుతున్నాడు, వాడి సరదా ఎందుకు కాదనాలి, చదివిద్దాం ఇంట్లో పరిస్థితులు ఏదో గడుస్తున్నాయి కదా పెద్ద ఇబ్బందేమీ లేదండా' అనుకున్నారు. ఫలితంగా రామ్మూర్తి బి. కామ్. లో జాయనయ్యాడు. తరువాత నీవు డిల్లీలో మీ అక్కయ్యదగ్గర వెళ్ళిపోవటంతో మనిద్దరం విడిపోయాం.

అప్పుడు మొదటి సంవత్సరం పరీక్ష అయినాక నాకు స్కాలర్ షిప్పు డబ్బు ఇచ్చారు. 705 రూ॥ లు. తొందరగా ఇంటికి చేరి నాన్నగారికి ఇద్దామా అని ఉరకలు వేసే మనస్సుతో వేగంగా నడుస్తున్నాను. దైదీకంగా బస్సుసయానికి వచ్చింది. వెంటనే ఎక్కి పరుగున ఇల్లు చేరేసరికి నాన్నగారు లేరు. అమ్మానాకు స్కాలర్ షిప్పు డబ్బుఇచ్చారంటూ జేబులో చేయి పోనిచ్చాను. అంతే, నిరాంత పోయాను. జేబులో డబ్బులేదు. అంది ఎవరో కొట్టేశారు. ఇంక నా బాధ చెప్ప వీలుకాదు, అందిన ఫలం చేయి జారిపోయింది. నా సంతోషమంతా ఇసుకలో పోసిన నీరులా ఇంకిపోయింది, వెంటనే నాన్నగారికి నా ముఖం చూపించ లేక గదిలోకి పోయి ముసుగుతన్ని పడుకున్నాను. మర్నాడు చూస్తే 103' జ్వరం. అది వారంరోజులు దాకా తగ్గలేదు.

మా హృదయపూర్వకమైన
దీపావళి అభినందనలు !!




తరువాత ఒక రోజున బస్‌స్టాప్‌లో వెయిట్ చేస్తున్నాను. బాబు అని కేక వెనకనుండి వినిపించింది. వెనక్కు తిరిగి చూశాను. ఆ తాత కనుపించాడు. ముష్టి అడుగుతాడేమో అని అనుకున్నాను. కాని వాడు నన్నుదగ్గరకు పిల్చి గుడ్డమూట ఇచ్చాడు. చూశాను విప్పదీసి. ఆశ్చర్యం! నేను తీసుకున్నవి పోగొట్టుకున్న స్కాలర్ షిప్పు డబ్బు, తాతా నీకిది ఎలావచ్చింది అని అడిగాను.


బాబూ ఆ రోజు నేను ధర్మంకోసం తిరుగుతున్నాను. మీ జోబులోంచి జారిపడటం చూశాను. కాని మీరు చాలా హడావిడిగా బస్ ఎక్కుతున్నారు పిలుస్తున్నా వినిపించుకోకుండా, వెంటనే బస్సు కదిలిపోయింది. అప్పటినుంచి మీరు ఎప్పుడు వస్తారా అని ఎదురుచూస్తున్నాను బాబూ అని చెప్పేడు.

నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది. ఇంక డబ్బు ...రికితే తీసుకోకుండా దాచి మరీ ఇస్తున్నాడు, ఎంత నిజాయితీ పరుడు. ఈనాడు చెప్పుకోతగ్గ నాగరికులలోనే ఈ నిజాయితి కన్పించటంలేదు అనుకున్నాను. వెంటనే పదిరూపాయలుతీసి ఇవ్వబోయాను. వద్దు బాబూ ఏదో మీ అందరి దయవల్ల నాపొట్టనిండి పోతుంది, నాకన్యా



21-9-72 తేదిన విజయా గార్డెన్స్‌లో అమృతా ఫిలిమ్స్‌వారి ద్వితీయ చిత్రం "నేరము శిక్ష" తాలూకు పాట రికార్డింగ్ ప్రారంభోత్సవ సందర్భంలో సంగీత దర్శకుడు శ్రీ యస్. రాజేశ్వరరావు, పాట రచయిత శ్రీ కొసరాజు గారలు కొబ్బరికాయలు కొట్టి పూజ చేస్తున్నారు. ఈ చిత్రానికి నిర్మాత శ్రీ ఎం. బాలయ్య.

Phone : 22168 మా తయారింపులు; Grams : "PALASIRAMA"




"SVF" ఎలెక్ట్రికల్ మోటారులు
"SVF" సెంట్రిఫ్యూగల్ పంపులు
స్లైడ్ రీల్స్ మరియు W-1 స్ప్లిట్ పుల్లీస్

*

మీ వ్యవసాయానికి కావలసిన నీళ్ళను, అతి సులువుగా సరఫరా చేయగలదు.

వివరములకు :-

SRI VENKATESA FOUNDRY
9/152, Patel Road,
COIMBATORE 9.

Sales Branch :
SRI VENKATESA FOUNDRY
12-A, Thambu Chetty St., Madras 1.

యార్జితం వద్దు బాబూ; అయినా నే నెవరికో[illegible] అర్జించాలి, అన్నాడు.

ఆ క్షణంలో ఆ తాత ఎంతో ఆత్మీయుడిలా కనిపించాడు. వాడి గురించి తెలుసుకోవాలని 'అయితే నీ కెవరూ లేదా తాతా' అన్నాను. ఉన్నాడు బాబూ ఒక కొడుకు కాని వాడు పరారయి పోయాడు, వాడ్ని కన్న వెంటనే వాడితల్లి కన్ను మూసింది. నేనొక మిల్లులో పనిచేసేవాడ్ని. కాని ఒక రోజు మిల్లు యజమాని కూలీలందరికి అన్యాయం చేయటం చూచి సహించలేక ఎదురు తిరిగాను బాబూ, ఫలితంగా వాడు నాపై కక్షగట్టి, నా కివ్వవలసిన డబ్బు ఎగ్గొట్టి పైగా నాకు దొంగతనం అంటగట్టి జైలుకు పంపించాడు. జైలునుంచి విడుదలయి నాక నా కెక్కడా పని దొరకలేదు, ఒంట్లో శక్తి అంత కన్నా లేదు. చివరకు ఈ వృత్తి అవలంబించాను. కాని ఎన్నడూ నిజాయితీ తప్పలేదు బాబు.' అంటూ ముగించాడు.

'మంచివాళ్ళను దేముడెన్నడూ అన్యాయం చేయడు తాతా' అని ఓదార్చి వచ్చేశాను. అంటువంటి వాడు ఇవాళ దొంగతనం చేశాడంటే నమ్మగలమా! వాడ్ని జైలుకు తీసుకెల్తున్న దృశ్యం నాకు 'షాక్'లా తగిలిందిరా అంటూ ముగించాడు మూర్తి

'ఒరేయ్ నిజంగా వాడు అంత మంచి వాడనుకో లేదు. మామూలు బిచ్చగాడనుకొన్నాను_!' అన్నాడు వేణు.

'వాడు దొంగకాడని వాటి నిజాన్ని చాటి చెప్పటానికి నీకు 'డిగ్నిటీ' అడ్డు వచ్చిందా! ఆనాడు వాడిచ్చిన ధర్మ బిక్షతో కదా నీవు బాగుపడింది' ఘోషించింది రామ్మూర్తి మనస్సు.


ఇద్దరూ లేచి నడకసాగించారు. ఎవరి ట్రాన్సిస్టరు నుంచో వినవస్తూంది_

'న్యాయానికి లేదురా కాలం
ధర్మానికి కాదురా ఈ లోకం' అంటూ.

సొరియాసిస్ (పొడల) చర్మవ్యాధికి
అత్యుత్తమమైన ఆయుర్వేదౌషధములు.

*

మానవునికి ఏర్పడే 18 విధములైన చర్మ రోగములలో 'సొరియాసిస్' అనే పొడ చర్మ రోగము అతి భయంకరమైనది. ఈ భయంకరమైన వ్యాధికి మా 'సొరియాసిస్' ఔషధములను ఉపయోగించి మీవ్యాధిని తీర్చుకో కోరుతున్నాము.



*

| | |
|---|---|
| సొరియా నివారిణి నెం. 1 ...... | రూ. 12_00. |
| సొరియా నివారిణి నెం. 2 ...... | రూ. 12_00. |
| సొరియా నివారిణి ములాము...... | రూ. 9_00. |
| „ (పై పూతకు) చిన్నసైజు..... | రూ. 5_00. |

వివరములకు 25 పై. స్టాంపుతో వ్రాయండి.

శ్రీ కె. ఎన్. పండిట్, ఆర్. యం. పి,
వీరరత్న ఫార్మసి,
గ్రైన్ బజార్, బెంగుళూరు-2

Edited and Published by A.N. Raghavachar, No. 6-B, Murugesamudali Street, Madras-1
Printed by R. Bakthavachalu Bharathamatha Press, No. 20 ...